మంగపేట : తిమ్మంపేటలో దరఖాస్తుదారులతో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్

అభయ హస్తం దరఖాస్తులను ఆన్‌లైన్ చేయాలి

ములుగు అదనపు కలెక్టర్లు శ్రీజ, వేణుగోపాల్

వెంకటాపూర్/ మంగపేట, జనవరి 4 : ప్రజాపాలన గ్రామ సభల్లో వచ్చే దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ చేయాలని అదనపు కలెక్టర్లు పీ శ్రీజ, వేణుగోపాల్ అన్నారు. వెంకటాపూర్ మండలకేంద్రం, మంగపేట మండలం మల్లూరు, కొత్తమల్లూరు, తిమ్మంపేట, వాడగూడెం గ్రామాల్లో గురువారం వారు ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణను పరిశీలించారు. ఇప్పటివరకు స్వీకరించిన దరఖాస్తులు ఎన్ని? ఎక్కువగా ప్రజలు ఏ పథకం కోసం దరఖాస్తు చేసుకున్నారనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వేర్వేరుగా వారు మాట్లాడుతూ ప్రతి దరఖాస్తును కంప్యూటర్లో నమోదు చేయాలని తెలిపారు. నిర్దేశించిన వివిధ పథకాలతో పాటు ఇతర అంశాలపై ప్రజలు అందించే దరఖాస్తులను సైతం తప్పనిసరిగా స్వీకరించాలని, ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలన్నారు. ప్రజలు ఏఏ పథకాలకు దరఖాస్తు చేశారనే వివరాలు రసీదు ఫారంలో టిక్కులు పెట్టాలని సూచించారు.ప్రజలకు తాగు నీరు, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచి, దరఖాస్తుల స్వీకరణ వేగవంతంగా జరిగేలా చూడాలని మండల అధికారులను ఆదేశించారు.

పాఠశాలలను తనిఖీ చేసిన శ్రీజ

వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవిపేటలోని ఎంపీపీఎస్, జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలను అదనపు కలెక్టర్ శ్రీజ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చదువుకోవడానికి విద్యార్థులు కార్యాచరణ రూపొందించుకొని దానిని ఫాలో కావాలన్నారు. అభ్యసన సామర్థ్యాలను పెంపొందిచేందుకు స్లిప్ టెస్టులు నిర్వహించాలని, ప్రతి విద్యార్థి హాజరయ్యేలా పర్యవేక్షించాలని ఉపాధ్యాయులను, అధికారులను ఆదేశించారు. నల్లగుంట గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి మౌలిక సదుపాయాలను తెలుసుకున్నారు. వారి వెంట మంగపేట తహసీల్దార్ వీరస్వామి, ఎంపీడీవో ఆలేటి సుదర్శన్ ఉండగా, డిప్యూటీ తహసీల్దార్ మల్లేశ్వర్‌రావు, ఎంపీవో మమత, ఆర్ఐలు కుమారస్వామి, యేసుపాదం, సర్పంచ్‌లు మెడబోయిన అశోక్, కుమారస్వామి, ఎంపీటీసీలు పోశాల అనిత వీరమల్లు, జంగిలి శ్రీలత, వెంకటాపూర్ తహసీల్దార్ శివకుమార్, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ, ఆశ కార్యకర్తలు ఉన్నారు.

గ్యారెంటీల అమలుకే 'ప్రజా పాలన'

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

11వ వార్డు వేశాలపల్లిలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో మాట్లాడుతున్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

కృష్ణకాలనీ, జనవరి 4 : శాసన సభ ఎన్నికల నేపథ్యంలో ప్రజలకిచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీలను అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమం నిర్వహిస్తున్నదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం భూపాలపల్లి మున్సిపాలిటీలోని 11, 12, 14 వార్డుల్లోని వేశాలపల్లి, కాశీంపల్లి, జంగేడులో చేపట్టిన ప్రజా పాలనలో ఆయన పాల్గొని లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ అందేలా కృషి చేస్తానన్నారు. నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. ఆరు గ్యారెంటీల కోసం ఎవరైనా లంచం అడిగితే తనకు తెలపాలని, వారిపై చర్యలు తీసకుంటానన్నారు. కార్యక్రమంలో ఆయా వార్డుల కౌన్సిలర్లు బానోత్ రజితా జుమ్ములాల్, మంగళపెల్లి తిరుపతి, ధార పూలమ్మా పోశయ్య, దాట్ల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు దేవన్, ఆకుల మహేందర్, గురిజాల రవి, బోయిని రాజబాబు, కోడారి లక్ష్మణ్, బుర్ర కొమురయ్య, బౌతు విజయ్ కుమార్, పిప్పాల రాజేందర్, దుర్గం రవి, శ్యామ్, బడితల స్వామి, బండారి రవి, బడితల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మానసికోల్లాసానికి క్రీడలు దోహదం

మానసికోల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడుతాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ క్రీడా మైదానంలో కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాలబాలికలకు జిల్లా స్థాయి కబడ్డీ ఎంపికలు నిర్వహించగా ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు నిత్యం సాధన చేస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదుగుతారన్నారు.

కార్యక్రమంలో 16వ వార్డు కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పండగ శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ కుమార్, కాంగ్రెస్ నాయకులు దేవన్, బుర్ర కొమురయ్య, ఆకుల మహేందర్, బోయిని రాజబాబు, వెంకీ, పిప్పాల రాజేందర్, అసోసియేషన్ నాయకులు శ్రీనివాస్, రాజు, మేకల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

వనదేవతలను దర్శించుకుంటున్న ట్రాన్స్‌కో సీఎండీ అనిరుధ్‌రెడ్డి

వనదేవతలను దర్శించుకున్న హెల్త్ డైరెక్టర్, ట్రాన్స్‌కో సీఎండీ

తాడ్వాయి, జనవరి 4 : మేడారం సమ్మక్క, సారలమ్మను గురువారం రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ రవీందర్‌నాయక్, ట్రాన్స్‌కో సీఎండీ అనిరుధ్‌రెడ్డి వేర్వేరుగా దర్శించుకున్నారు. వారికి అమ్మవార్ల పూజారులు, అయా శాఖల అధికారులు డోలి వాయిద్యాల నడుమ ఘనంగా స్వాగతం పలికి తల్లుల గద్దెల వద్దకు తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా సమ్మక్క, సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజు గద్దెలపై పసుపు, కుంకుమ, ఎత్తుబెల్లం, నూతన వస్త్రాలు, పూలు, పండ్లు సమర్పించి గిరిజన సంప్రదాయ పద్ధతుల్లో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. వారికి పూజారులు అమ్మవారి ప్రసాదంతో పాటు వస్త్రాలను అందజేశారు. వారివెంట డీఎంహెచ్‌వో అప్పయ్య, ట్రాన్స్‌కో ములుగు డీఈ పులుసం నాగేశ్వర్‌రావు, అధికారులున్నారు.

సదరం లోపాలను సవరించాలి

మంత్రి సీతక్కకు ఆడియాలజిస్టు రతన్‌సింగ్ వినతి

మంత్రి సీతక్కకు పుష్పగుచ్ఛం అందిస్తున్న రతన్‌సింగ్

ములుగు, జనవరి 4 (నమస్తే తెలంగాణ) : దివ్యాంగులకు అర్హత సర్టిఫికెట్లను అందించేందుకు నిర్వహిస్తున్నసదరం క్యాంపుల్లోని లోపాలను సవరించాలని కోరుతూ ఆడియాలజిస్టు పోరిక రతన్‌సింగ్ మంత్రి సీతక్కకు గురువారం హైదరాబాద్‌లోని ఆమె కార్యాలయంలో వినతిపత్రం అందించారు. దివ్యాంగులకు అన్ని రకాల సహాయ సహకారాలతో పాటు వినికిడి యంత్రాలను ఉచితంగా అందజేయాలని కోరారు. వరంగల్ ఎంజీఎం దవాఖానను సందర్శించి వైద్య సేవలను మెరుగుపర్చాలని విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ గోవిందరావుపేట మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణతో పాటు ఇతర నాయకులు ఉన్నారు.

కొనసాగుతున్న 'ప్రజా పాలన'

- దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు
- పర్యవేక్షిస్తున్న ప్రత్యేక అధికారులు

మహదేవపూర్ : దరఖాస్తు స్వీకరిస్తున్న అధికారులు

ఏటూరునాగారం : దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

మహదేవపూర్/టేకుమట్ల/గణపురం/ మల్హర్/రేగొండ, ఏటూరునాగారం/ వెంకటాపూర్/ వాజేడు, జనవరి 4 : రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలు కోసం చేపట్టిన ప్రజా పాలన గురువారం ఆరో రోజుకు చేరుకుంది. ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో ప్రత్యేకాధికారులు, సిబ్బంది ఆయా గ్రామాల్లో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అదనపు కలెక్టర్లు, నోడల్ అధికారులు పలు గ్రామాలను సందర్శించి కార్యక్రమ తీరును పర్యవేక్షించారు. ఇందులో భాగంగా మహదేవపూర్ మండల కేంద్రంతో పాటు బొమ్మాపూర్, సూరారం గ్రామాల్లో డీఎల్‌పీవో, మండల ప్రత్యేకాధికారి సుధీర్‌కుమార్ ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఎంపీడీవో రవీంద్రనాథ్, సర్పంచ్‌లు శ్రీపతి బాపు, నాగుల లక్ష్మారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి, జీపీ కార్యదర్శులు అంగోత్ సమ్మయ్య, దామోదర్‌రెడ్డి, అంజలిరెడ్డి తదితరులున్నారు. టేకుమట్ల మండలం రామకృష్ణాపూర్ (వీ) గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలనకు ఎంపీపీ మల్లారెడ్డి హాజరై దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీవో సురేశ్, సర్పంచ్ అడగాని లతా రామారావు, చిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంచాల మొగిలి, బీఆర్‌ఎస్ నాయకుడు బందెల నరేశ్, వీరన్న, సురేశ్‌యాదవ్, సమ్మయ్య, సతీశ్ తదితరులు పాల్గొన్నారు. గణపురం మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ఆరు గ్యారెంటీల దరఖాస్తులను అధికారులు ప్రజల నుంచి స్వీకరించారు. మల్హర్ మండలంలోని నాచారంలో గురువారం ఎంపీపీ మలహల్‌రావు ప్రజా పాలన కార్యక్రమాన్ని సర్పంచ్ కాసాని రాజయ్యతో కలిసి ప్రారంభించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ఐత కోమల, ఎంపీటీసీ స్వప్న, నోడల్ అధికారి హరిత, మనీషా, శారద తదితరులు పాల్గొన్నారు. రేగొండ మండల కేంద్రంతో పాటు కొడవటంచ, జగ్గయ్యపేట, రేపాక, తిరుమలగిరి, మడుతపల్లి, రంగయ్యపల్లె గ్రామాల్లో అధికారులు, సిబ్బంది దరఖాస్తులు స్వీకరించగా ఎంపీడీవో సురేందర్‌గౌడ్, తహసీల్దార్ సత్యనారాయణస్వామి, రవికుమార్ పర్యవేక్షించారు. గురువారం సాయంత్రం వరకు 21 గ్రామాల్లో 12,009 మంది అర్జీలు సమర్పించినట్లు అధికారులు తెలిపారు. ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంతో పాటు, లింగాపూర్‌లో గురువారం నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో అధికారులు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. తహసీల్దార్ సృజన్‌కుమార్, ఎంపీడీవో కుమార్, కాంగ్రెస్ నాయకులు చిటమట రఘు, మనోజ్, వావిలాల ఎల్లయ్య పాల్గొన్నారు. వెంకటాపూర్ మండలంలోని నాలుగు గ్రామాల్లో అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. మండల కేంద్రంలో 708, సింగరకుంటపల్లిలో 188, నర్సింగాపూర్‌లో 242, నర్సాపూర్‌లో 532 మొత్తం 1,670 దరఖాస్తులను స్వీకరించినట్లు మండల ప్రత్యేక అధికారి, జిల్లా మత్స్యశాఖ అధికారి పిల్లి శ్రీపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దార్ శివకుమార్, ఎస్సై చల్లా రాజు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. వాజేడు మండలం మొరుమురు జీపీలోని ప్రగళ్లపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. గురు, శుక్రవారం రెండు రోజుల్లో పంచాయతీలో దరఖాస్తులు ఇవ్వాలని ప్రజలకు అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, సర్పంచ్ పూసం నరేశ్‌కుమార్, కార్యదర్శి గడ్డం కార్తీక్, సిబ్బంది పాల్గొన్నారు.

17,986 దరఖాస్తుల స్వీకరణ

భూపాలపల్లి రూరల్, జనవరి 4 : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో గురువారం ప్రజాపాలన గ్రామ సభల్లో ప్రజల నుంచి 17,986 దరఖాస్తులు స్వీకరించినట్లు కలెక్టర్ భవేశ్ మిశ్రా ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని భూపాలపల్లి మండలంలో 1,964, చిట్యాలలో 2,246, గణపురంలో 1,416, కాటారంలో 1,099, మహదేవ్‌పూర్‌లో 1,195, మల్హర్‌లో 1,776, మొగుళ్లపల్లిలో 1,490, మహాముత్తారంలో 1,319, రేగొండలో 2,093, పలిమెలలో 102, టేకుమట్లలో 1,014, భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో 2,272 దరఖాస్తులు స్వీకరించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

గురుకుల ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలి

ములుగురూరల్, జనవరి 4 : మహాత్మా జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థలో 5వ తరగతిలో ప్రవేశానికి విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని గురుకులాల జిల్లా కన్వీనర్ కే సుదర్శన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన విద్యార్థులు రూ.100 రుసుముతో ఆన్‌లైన్‌లో 6లోపు దరఖాస్తు చేసుకోవాలని, ఫిబ్రవరి 11న పరీక్ష ఉంటుందని చెప్పారు.

జీపీ రికార్డులు సక్రమంగా నిర్వహించాలి

మహదేవపూర్, జనవరి 4 : గ్రామ పంచాయతీ రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ఎంపీవో ప్రసాద్ జీపీ కార్యదర్శి రమేశ్‌ను ఆదేశించారు. గురువారం మండలంలోని ఎడపల్లి జీపీని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రిజిస్టర్లు పరిశీలించారు. గ్రామంలో జరుగుతున్న పారిశుధ్య, నర్సరీ పనులు, హరితహారంలో నాటిన మొక్కలు, డంపింగ్‌యార్డ్‌ను పరిశీలించారు. ఆయన వెంట సర్పంచ్ చిన్న మల్లయ్య, జీపీ సిబ్బంది ఉన్నారు.

మంగపేట ఎంపీడీవోగా సుదర్శన్

మంగపేట, జనవరి 4 : మంగపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా కార్యాలయ సూపరింటెండెంట్ ఆలేటి సుదర్శన్‌కు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు జడ్పీ సీఈవో ప్రసూనారాణి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ విధులు నిర్వర్తిస్తున్న ఎంపీడీవో శ్రీధర్ ఈనెల 3న గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా, మండలంలోని 25 గ్రామ పంచాయతీలుండటంతో పాటు, ప్రస్తుతం ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతున్న దృష్ట్యా పరిపాలనా పరమైన సమస్యలు తలెత్తకుండా సుదర్శన్‌కు బాధ్యతలు అప్పగించారు.

పదో తరగతి ఫీజు గడువు పెంపు

భూపాలపల్లి రూరల్, జనవరి 4 : పదో తరగతి వార్షిక పరీక్ష ఫీజు చెల్లించేందుకు మరో అవకాశం ఇచ్చినట్లు జిల్లా విద్యా శాఖాధికారి ఎన్ రాంకుమార్, ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి మండల రవీందర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలస్య రుసుం రూ. 500తో ఈ నెల 8 వరకు పెంచినట్లు చెల్లించవచ్చన్నారు. మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు వార్షిక పరీక్షలు జరగనున్నందున ఇప్పటి వరకు ఫీజు చెల్లించని విద్యార్థులు వినియోగించుకోవాలని వారు పేర్కొన్నారు.

పనులు త్వరగా పూర్తి చేయాలి

అడిషనల్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్

పాఠశాల రికార్డులను తనిఖీ చేస్తున్న అడిషనల్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్

పలిమెల, జనవరి 4 : నీతి ఆయోగ్‌లో భాగంగా మంజూరైన పలిమెల, తిమ్మెటిగూడెం అంగన్‌వాడీ కేంద్రాల్లో జరుగుతున్న పనులను త్వరితగతిన పూర్తిచేయాలని అడిషనల్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పలిమెల మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలను గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరును పక్కాగా నమోదు చేయాలన్నారు. ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. ఆయన వెంట మండల ప్రత్యేకాధికారి విజయభాస్కర్, ఎంపీడీవో ప్రకాశ్‌రెడ్డి ఉన్నారు.

విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలి

ఏటూరునాగారం, జనవరి 4 : విద్యార్థులు పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలని జడ్పీ కో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ అన్నారు. మండల కేంద్రంలోని గిరిజన గురుకుల క్రీడా పాఠశాలలో గురువారం జరిగిన ఇగ్నోఫెస్టివల్ ముగింపు కార్యక్రమానికి ఆమె హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చదువుకునే రోజుల నుంచే క్రమశిక్షణ అలవర్చుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. దేశ భవిష్యత్ యువతపైనే ఉందని, తల్లిదండ్రులు, గురువులు చెప్పే మాటలను ఆచరణలో పెట్టాలన్నారు.

గురుకులం రీజినల్ కో ఆర్డినేటర్ అగస్టీన్ మాట్లాడుతూ విద్యార్థులు యోగా వంటివి నేర్చుకోవాలని, విద్యపైనే కుటుంబ ఆర్థిక అభివృద్ధి ఆధారపడి ఉంటుందన్నారు. కార్యక్రమంలో గురుకుల బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వసుంధర, లెక్చరర్లు తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
★I, the undersigned VANAM KALAVATHI (New Name), previously called VANAM KALAVATI (Old Name), residing at H.No. 10-9-95/A, Girmajipeta, Warangal City & Dist.- 506002, T.S., and solemnly declare.
NTW-13596

CHANGE OF NAME
★I, PENDEM SAVITRI, R/o. 4-77, LIC Colony, Vidyaranyapuri, Warangal-506 009, T.S. Changed My Name as PONNALA SAVITHRI, W/o. Ponnala Shyamsunder.
NT-319318

అమ్మబడును
★సుబేదారి నందు గల గర్ల్స్ హాస్టల్ ఫర్నిచర్‌తోని అమ్మబడును. హాస్టల్లో ఉండి వంట చేయుటకు వంట మనిషి కావలెను. (లేడీస్). సంప్ర: 8328620934.
NTW-321540

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319403

WANTED HOSPITAL STAFF
★GNM Nurses, Duty Doctors & OT Assts. Cont: GUARDIAN HOSPITAL, Mulugu 'X' Road, Warangal. Time: 12pm to 2pm.
NTW-0334

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

అర్హులను గుర్తించి పారితోషికం అందజేస్తాం

అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

కార్యక్రమంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

భూపాలపల్లి రూరల్, జనవరి 4 : అర్హులైన లబ్ధిదారులను గుర్తించి తగిన పారితోషికం అందజేస్తామని భూపాలపల్లి అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. భూపాలపల్లి పట్టణంలోని గడ్డిగానిపల్లి ప్రాథమిక పాఠశాలలో గురువారం కేటీకే ఓసీ-2లో భాగంగా భూ సేకరణ కోసం గ్రామ ప్రజలతో సామాజిక ఆర్థిక సర్వే (ఎస్ఈఎస్) నిర్వహించారు. దీనికి ఆర్డీవో రమాదేవితో కలిసి హాజరైన అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఓసీ-2లో భూములు కోల్పోతున్న వారికి నివాసయోగ్యమైన స్థలాలను కేటాయిస్తామన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

చిట్యాల : మాట్లాడుతున్న సీఐ వేణుచందర్

మహాముత్తారం/చిట్యాల/టేకుమట్ల/గణపురం/ మొగుళ్లపల్లి/ రేగొండ, జనవరి 4 : విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, వాటిని వాడితే జీవితం అంధకారమవుతుందని పోలీసు అధికారులు సూచించారు. గురువారం మహాముత్తారం మండలంలోని దొబ్బలపహాడ్ మోడల్ పాఠశాలలో కాటారం సీఐ రంజిత్‌రావు, చిట్యాల మండల కేంద్రంలోని పీఏసీఎస్ మైదానం, గణపురంలోని మోడల్ కళాశాలలో సీఐ వేణుచందర్, టేకుమట్లలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మొగుళ్లపల్లి మండలంలోని కొర్కిశాల మోడల్ స్కూల్, రేగొండలోని ఎంజేపీ పాఠశాలలో ఎస్సైలు గట్ల సుధాకర్, జాడి శ్రీధర్, శ్రీకాంత్‌రెడ్డి విద్యార్థులు, క్రీడాకారులకు గంజాయి, మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్తు పదార్థాలపై విద్యార్థులు అవగాహన పెంచుకొని ప్రజలకు వివరించాలన్నారు. ఎవరైనా వాటిని విక్రయించినా, కొనుగోలు చేసినా పీడీ యాక్ట్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఎవరికైనా సమాచారం తెలిస్తే పోలీసులకు తెలపాలన్నారు. క్రమశిక్షణతో చదువుకొని తల్లిదండ్రులతో పాటు పాఠశాల, కళాశాలలకు మంచిపేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో చిట్యాల, గణపురం ఎస్సైలు జంగిలి రమేశ్, సాంబమూర్తి, కానిస్టేబుళ్లు అస్లాం, నవీన్, లింగన్న, రమేశ్, మహేందర్, శంకర్, కృష్ణ, ఐలయ్య, అంబిక, ప్రిన్సిపాళ్లు సుమన్, హైమావతి, ఉపాధ్యాయులు సదయ్య, శ్రీధర్, చైతన్య, రహీమ, తిరుపతి, ప్రకాశ్, రూపశ్రీ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక తరగతులు వినియోగించుకోవాలి

రేగొండ, జనవరి 4 : పదో తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు విద్యార్థులు ప్రత్యేక తరగతులను వినియోగించుకోవాలని వరంగల్ ఉమ్మడి జిల్లా పరీక్షల బోర్డు అధికారి చంద్రశేఖర్ సూచించారు. మండలంలోని రంగయ్యపల్లె ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణతో చదువుకొని 10 జీపీఏ సాధించాలన్నారు. ఆయన వెంట మండల విద్యా శాఖాధికారి ప్రభాకర్ ఉన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు కానిస్టేబుల్ ఎంపిక

కానిస్టేబుల్ సతీశ్

గణపురం, జనవరి 4 : ఈ నెల 6 నుంచి 10 వరకు జరుగనున్న జాతీయ స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు గణపురం పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న కంచెర్ల సతీశ్ ఎంపికయ్యారు. గత నెలలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బాలానగర్ హెచ్ఏఎల్ క్రీడామైదానంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి 69వ సీనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి పాల్గొన్న ఆయన ప్రతిభ కనబర్చారు. సతీశ్‌ను బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రవీందర్, వీరన్న అభినందించారు.

ఉరేసుకొని యువకుడు ఆత్మహత్య

వెంకటాపురం (నూగూరు), జనవరి 4 : మద్యం మత్తులో యువకుడు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని కే కొండాపురంలో గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు గ్రామానికి చెందిన కుర్సం చంటి (22) ప్రతి రోజూ మద్యం సేవిస్తూ తిరుగు తుండేవాడు. కాగా, గురువారం మద్యం మత్తులో ఇంట్లోని ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ప్రభుత్వ ఉపాధ్యాయుడు సస్పెన్షన్

మహదేవపూర్, జనవరి 4: మండలంలోని అంబట్‌పల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు కోటేశ్వర్‌ను సస్పెండ్ చేసినట్లు ఇన్‌చార్జి ఎంఈవో దేవానాయక్ తెలిపారు. 2020లో ఇదే పాఠశాలలో హెచ్‌ఎంగా విధులు నిర్వర్తించిన ఆయన మన ఊరు మన బడి కార్యక్రమంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాన్ని కూల్చి వేశారు. అందులో కర్ర వస్తువులు, ఇతర సామగ్రిని బహిరంగ వేలంలో విక్రయించాల్సి ఉండగా, ఎస్ఎంసీకి తెలియకుండానే అమ్ముకున్నట్లు జిల్లా ఉన్నాతాధికారులకు ఫిర్యాదు చేశారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు విచారణ జరిపి నివేదిక అందించగా డీఈవో రాంకుమార్ కోటేశ్వర్‌ను సస్పెండ్ చేసినట్లు ఎంఈవో వెల్లడించారు.

కాటారంలో మరొకరు..

కాటారం : మండలంలోని ఒడిపిలవంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయుడు చంద్రశేఖర్‌ను సస్పెండ్ చేసినట్లు ఎంఈవో దేవానాయక్ గురువారం తెలిపారు. గత కొన్ని నెలలుగా అనధికారికంగా విధులకు గైర్హాజరవుతున్నాడని పాఠశాల యాజమాన్య కమిటీ, ప్రధానోపాధ్యాయుడు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. విచారణ జరిపిన అధికారులు చంద్రశేఖర్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంఈవో తెలిపారు.

పేద విద్యార్థులకు చేయూత

వెంకటాపురం (నూగూరు), జనవరి 4 : గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు చేయూతనందించారు. మండల పరిధిలోని టేకులబోరు, మొర్రవానిగూడెం, బర్లెబొంద, రామచంద్రాపురం, ఆలుబాక, ఎదిర గ్రామాల్లో 450 మంది విద్యార్థులకు స్వెట్టర్లు, దుపట్లు, పేస్టులు, బ్రెష్‌లు, సబ్బులు, పెన్నులు, తినుబండారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ సిబ్బంది జెట్టి సామేల్, మురళీధర్‌రెడ్డి, జీఎస్ఎస్ చైల్డ్ కేర్ సెంటర్ సిబ్బంది ముర్రం రాజేశ్, ముర్రం రజిని పాల్గొన్నారు.

అయోధ్య రాముడి అక్షింతల పంపిణీ

మహదేవపూర్, జనవరి 4: అయోధ్య నుంచి వచ్చిన శ్రీరాముడి అక్షింతలను మండల వీహెచ్‌పీ ప్రఖండ ఆధ్వర్యంలో భక్తులకు పంపిణీ చేశారు. ముందుగా మండల కేంద్రంలోని ప్రధాన రహదారి గుండా శ్రీరాముడి శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం రామాలయంలో ప్రత్యేక పూజలు చేసి అక్షింతలను పంపిణీ చేశారు. దేవరావ్, గడ్డం శ్రీనివాస్, సముద్రాల తిరుపతి, పీ దేవేందర్‌రెడ్డి, చీర్ల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.